తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం 09 మే 2025
పేజీలు : 8

# ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ముత్తారం,కాల్వశ్రీరాంపూర్,మే 08జనంసాక్షి) :** యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట,పారుపల్లి,కాల్వశ్రీరాంపూర్ మండలం లోని శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, పెద్దరాత్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని ,ఎక్కడ హమాలీల,రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ముత్తారం మండల హెడ్ క్వార్టర్‌లి లో జరుగుతున్న వరంగల్ – మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీష్ రావు, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు

- గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కమిటీలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు. జాతీయ, రాష్ట్ర పార్టీ నియమావళి మేరకు గ్రామ, మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకంపై పరిశీలకులు వివరించారు.జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని డీసీసీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని,తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్ట్రానికి ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, రామిడి తిరుపతి రెడ్డి,గండు సంజీవ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దాన్నాయక్ దామోదర్ రావు, ఆరె సంతోష్,పట్టణ మండల పార్టీ అధ్యక్షులు,భూషణవేనా సురేష్ గౌడ్, కదర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చీలిక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజావేనా సదయ్య, బొజ్జ శ్రీనివాస్,వివిధ అనుబంధ సంఘాల అద్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, యూత్ కాంగ్రెస్, (ఎన్ ఎస్ యు ఐ) మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను
# కట్టుదిట్టంగా అమలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- లబ్దిదారులకు 2బీ.హెచ్.కే రూమ్ ఇండ్ల అప్పగించేందుకు చర్యలు
- పారదర్శకంగా యువ వికాసం లబ్దిదారుల ఎంపిక

పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) : ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్లు , రాజీవ్ యువ వికాసం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు అవసరమైన మౌలిక వస్తువుల కల్పన పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతుల పనులు పూర్తయ్యాయని, మే నెలాఖరు వరకు లబ్ధిదారులకు అప్పగిస్తామని తెలిపారు. రామగుండం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా విద్యుత్ సరఫరా, డ్రైనేజ్, రొడ్లు వంటి మౌలిక వసతుల కల్పన పనులు 3 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శ్రీరాంపూర్ లో

మిగతా 2లో





## మృతిని కుటుంబానికి ఐదు లక్షల చెక్కును అందించిన డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి

**ముస్తాబాద్ మే 8 (జనంసాక్షి)**
ముస్తా బాద్ మండలం 8మసాలా క్రితం గాన్నేవాని పల్లె కు చెందిన నిమ్మల ప్రభాకర్ అనే రైతు పొలం లో పని చేస్తుండగా హఠాత్తుగా విద్యుత్తు షాక్ తగిలి మరణించగా మండల సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి ద్వారా భార్య లక్ష్మి కి 5 లక్షల నష్టపరిహారం చెక్ ను మృతిని భార్యకు ఇవ్వడం జరిగింది అందుకు సహకరించిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు,చిప్పలపల్లి మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య, ఏఈఈ, విష్ణు సుద్దాల హనుమయ్య పాల్గొన్నారు మూర్తిని కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను పకడ్బందీగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :**
విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు.టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనుల పురోగతి వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో మాడల్ స్కూల్స్, గురుకులాలు, జడ్పి ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అదనపు తరగతులు, సైన్స్ ల్యాబ్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వం మంజూరు చేసిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు ప్రారంభించాలని , నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. రామగుండం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిన్నోవేషన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం క్రింద గోదావరిఖని పీజీ కళాశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు టెండర్ ఒప్పందం పూర్తి చేసుకుని మే 20 నాటికి పనులు ప్రారంభించాలని అన్నారు.జిల్లాలో చేపట్టిన చిల్డ్రన్ హోమ్ నిర్మాణంలో పురోగతి సరిగ్గా లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తయ్యేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.కోటి పది లక్షల రూపాయలతో చేపట్టే ఐటిఐ ఇన్నోవేషన్ పనుల టెండర్లు పూర్తి చేసి 5 నెలల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ టి.జి.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి అనిత శింగనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## పెద్దపల్లి ప్రభుత్వ వైద్యశాల లో (రక్తదాన శిబిరం)

**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :**
ప్రపంచ రెడ్ రెడ్ క్రాస్ దినోత్సవం,తలసేమియా పురస్కరించుకుని గురువారం పెద్దపల్లి ప్రభుత్వ వైద్యశాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో 10 మంది స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని తమ మానవత్వాన్ని చాటుకున్నారు.రక్త ధానం చెయ్యడంవల్ల ఆరోగ్యం మంచిగా ఉండడమే కాదు ఇద్దరి ప్రాణాలు కాపాడినవారు అవుతారని రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పెద్దపల్లి చైర్మన్ కావేటి రాజగోపాల్, పాంపాటి శ్రీకాంత్ , సతీష్ రెడ్డి, రాజేందర్, అనిల్ కుమార్, డివిఎస్ మూర్తి మరియు డాక్టర్ సిబ్బంది సురేష్, రాము పాల్గొన్నారు.

## ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్లకు సి-గ్రేడ్ నుండి బి-గ్రేడ్ కై ఇంటర్వ్యూలు



**యైటింక్లయిన్ కాలని మే 08 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ - 2 ఏరియా వకీల్‌పల్లి గనిలో ఉన్న ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాల ఆపరేటర్లకు సి-గ్రేడ్ నుండి బి-గ్రేడ్ కై అర్హత కలిగిన ఉద్యోగులకు వకీల్‌పల్లి గని ఏజెంట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలో అర్హత కలిగిన ఇద్దరు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వీకేపీ గని ఏజెంట్ ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహ రావు, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, అఫిషియేటింగ్ మేనేజర్ తిరుపతి, డివైపిఎం శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు

నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో వద్ద కరెంట్ సౌకర్యం వచ్చిందని, త్రాగు నీరు, సెప్టిక్ ట్యాంక్, రోడ్డు పనులు చేపట్టాలని అన్నారు. ఓదెల, శ్రీరాంపూర్ వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తే బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించుకున్న 170 మంది లబ్దిదారులకు ప్రభుత్వం మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం విడుదల చేసిందని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు. అనర్హుల దరఖాస్తులకు కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి మండలంలో వివిధ విభాగాలలో మనకు వచ్చిన దరఖాస్తులను బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి తుది ఆమోదంతో యూనిట్ల మంజూరు జరుగుతుందని , జూన్ 2 వరకు లబ్దిదారుల ఎంపిక, శిక్షణ పూర్తి చేసుకోవాలని, జూన్ 2న యువ వికాసం యూనిట్ మంజూరు పత్రాలు పంపిణీ చేసి తర్వాత వాటి గ్రౌండింగ్ పై దృష్టి సారించాలని అన్నారు.ఈ సమావేశంలో ఈఈ హౌసింగ్ రాజేశ్వర్ రావు , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో గురువారం గ్రామ స్వరాజ్య సంస్థ ఆద్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఐకెపి ఎపిఎం సంపత్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎపిఎం సంపత్ మాట్లాడుతూ మహిళలు కుట్టు శిక్షణ పొంది ఉపాధి పొందడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ధనలక్ష్మి, సీసీ సతీష్, సీఏ కవిత, రమ్య, ట్రైనర్ లావణ్య, పంచాయితీ కార్యదర్శి తిరుపతి, కొమ్ము అభిలాష్, హెచ్ఎం షమీఖాన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

### అనాధలకు అన్నదానం చేసిన ఆర్టీఏ సభ్యులు సురేష్

**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :**



రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గురువారం పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ సభ్యులు మంథని సురేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అనాధలకు పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా అన్నదానం చేశారు. అనంతరం మంథని సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యూ ఐ లో చురుకుగా పని చేసిన పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తించి కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ టికెట్ కేటాయించగా గెలిచి తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పోరాటం చేశారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పొన్నం ప్రభాకర్ పోరాడారని కొనియాడారు. రాష్ట్ర మంత్రిగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న గొప్ప వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పొన్నం ప్రభాకర్ గౌడ్, జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్,మే 08 (జనంసాక్షి) :**



బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని, కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్ల మెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లా డిన గొప్ప నాయకుడని అని కొనియాడారు.నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని, ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్ అని అన్నారు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థు లకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా లతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, అంతటి లచ్చయ్య గౌడ్, అంతటి సాగర్ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పొన్నం మధుకర్ గౌడ్, అంతటి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**బోయిన్ పల్లి మే 08 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన వేడుకలను బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ ఆద్వర్యంలో గణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి టపాసులు పేల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కూస రవీందర్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని వేములవాడ రాజారాజేశ్వర స్వామినీ వేడుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్,కాంగ్రెస్ నాయకులు సంబ లక్ష్మీ రాజం, ఏనుగుల కనకయ్య, బోలు మాల శంకర్,నాగుల వంశీ, అనుముల హరికృష్ణ, పిట్టల రమేష్ తపాల్గొన్నారు.

### దేశ భవిష్యత్తు యువతరందే..

## మత్తుకు బానిసలు కావొద్దు



**చిగురుమామిడి, మే 08 (జనంసాక్షి):** నేటి ఆధునిక యుగంలో యువతరం మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా, దేశ భవిష్యత్తు, తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని చదువు ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగి అనేకులకు మార్గదర్శిగా ఉంటూ సమసమాజ నిర్మాణానికి తోడ్పలని హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు అలవాటు కావద్దని రాబోయే రోజుల్లో మంచి పాలకులుగా ఎదగాలని డ్యాగల సారయ్య యువతను కోరారు.ఈ కార్యక్రమంలో ఎపిఎమ్ మట్టెలసంపత్, మండల పరిషత్ సూపరిడెంట్ ఖాజా మొయినుద్దీన్, ఉప్పుల కుమార్, గాండ్ల పద్మ, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్,పెట్టం కుమార్, కోమటిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుబ్బాక వెంకటేశ్వర్లు, అందే స్వామి, పంచాయతీ కార్యదర్శులు, మరియు కందుకూరి శంకర్ బాబు కళాబృందం పాల్గొన్నారు.

### మున్నూరు కాపు సంఘం

## నూతన కార్యవర్గం ఎన్నిక

**చొప్పదండి ,మే 8 (జనంసాక్షి):** చొప్పదండి మండల మున్నూరు కాపు నూతన కార్యవర్గమును గురువారం ఎన్నుకున్నారు. చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆదేశాల మేరకు చొప్పదండి నియోజకవర్గం కాపు సంఘం ఇన్చార్జులు మడ్లపల్లి శ్రీనివాస్, పుల్కం గంగయ్య, కోలా ప్రభాకర్, తోట కృష్ణ, గాండ్ల లక్ష్మణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా మల్యాల మహేందర్, ఉపాధ్యక్షునిగా మునిగాల తిరుపతి, కొత్త హనుమాన్లు, ప్రధాన కార్యదర్శిగా అమిరిశెట్టి వెంకటేష్,సంయుక్త కార్యదర్శిగా పబ్బ శ్రీనివాస్, పేరుక శ్రీనివాస్ కోశాధికారిగా చుప్ప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఉప్పు కరుణాకర్, కటకం లక్ష్మయ్య ,గాం డ్ల విజయ్, జిల్లాల విజయ్, బచ్చు నర్సయ్యలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జక్కన్న అంజయ్య తోట కోటేష్ , కొట్టె అశోక్, మునిగాల రాజేందర్, పలు గ్రామాల మున్నూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

- ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దికుమార్



**జమ్మికుంట, మే 8(జనంసాక్షి):** బీసీసంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనచేసి అనంతరం కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పొన్నం ప్రభాకర్ కళాశాల కన్వీనర్ నుంచి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్ష పదవి వరకు బాధ్యతలు చేపట్టి విద్యార్థి లోకానికి సేవలు అందించారని, అలాగే కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు పొన్నం ప్రభాకర్ అని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఎంపీ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను అందించిన ఘనత పొన్నం ప్రభాకర్‌దని, హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట రైల్వేస్టేషన్‌ను ఆదర్శ స్టేషన్‌గా అభివృద్ధి చేసిన ఘనత పొన్నం ప్రభాకర్‌దని అన్నారు. ఎంపీగా పార్లమెంట్లో తెలంగాణ వాణిని వినిపించి, పెప్పర్ స్ప్రేకు గురై ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాడిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని తెలిపారు. ఈ రోజు తెలంగాణలో ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్న నాయకుడు పొన్నం అని కొనియాడారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఇల్లందకుంట మండల ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర రమేష్, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్,మీస రాజయ్య, గూడెపు ఓదెలు, చిరంజీవి, గోలి కిరణ్, పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, గుండారం సాయికుమార్, బండి మల్లయ్య, మిట్ట మోహన్ రావు, బైరెడ్డి కొండల్ రెడ్డి, మూడేళ్ల రమేష్, గురుకుల స్వామి భోగం సాయికుమార్, మారపల్లి వేణు, ఎండి గాఫూర్, పైడిపల్లి దేవేందర్, మోత్కూరి శ్రీనివాస్, మనసాని రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొన్నం ప్రభాకర్ 58వ పుట్టినరోజు వేడుకలు





**జమ్మికుంట, మే 8 (జనంసాక్షి):** బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ పుట్టినరోజు సందర్భంగా గురువారం దేశిని కోటి ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పొన్నం ప్రభాకర్ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశని కోటి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడు. అలాగే కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్టం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడు నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ పేదాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని, ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్‌ని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిని రవి,సుంకరి రమేష్, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న ,మారెపల్లి బిక్షపతి , ఎలగందుల స్వరూప శ్రీహరి ,పిట్టల శ్వేత రమేష్, పొనగంటి సారంగం, దిడ్డి రామ్మోహన్, కుదాడి రాజన్న, గోల్లి పుల్లమ్మ మొగిలి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శివ, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్, ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, అశోక్, రాజ్ కుమార్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, ఎండి సజ్జు, పాతకాల రమేష్,రాజకుమార్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆత్మ చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చొప్పదండి మే 8 (జనంసాక్షి):**



వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ఆత్మ చొప్పదండి డివిజన్ (చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాలు) చైర్మన్‌గా నియామకమైన చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం రాజేందర్ రెడ్డి నీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మూడు మండలాల రైతులకు అధికారులతో కలిసి వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అధిక దిగుబడులు పొందే విషయంలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, చుప్ప శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, గడమల్ల గంగారాం, గుంటి స్వరూప, కోలపురి శ్రీకాంత్, తోడేటి డేవిడ్, నూనె చందు, పాలూరి ప్రసాద్, మారం శ్రీనివాస్, కొత్తూరు అజయ్, మామిడి శ్రవణ్, సోమిడి శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, రజాక్, నూనె శేఖర్, గన్ను సంతోష్ రెడ్డి, అజయ్ వర్మ, మస్తాన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు



**ముస్తాబాద్ మే 8 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండు రాజీవ్ విగ్రహం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి, పెద్దిగారి శ్రీనివాస్, గజ్జేల రాజు గుండెలీ శ్రీనివాస్ దీటి నరసింహులు, అగుల్ల రాయల్ ఆగుల్లరాజేశం,వేముల సత్యం గౌడ్, మిరుదొడ్డి భాను, మామిళ్ల ఆంజనేయులు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు రంజాన్ నరేష్, బండి శ్రీకాంత్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో పొన్నం ప్రత్యేక పూజలు



**చిగురుమామిడి, మే 08 (జనంసాక్షి):** రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ తన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి రుక్మిణి కళ్యాణ మహోత్సవం



**గంభీరావుపేట మే 8 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని కొత్తపెల్లి గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు, స్వామివారి బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం రోజు కన్నుల పండగ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది బిఆర్ఎస్

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**



**కమ్మర్పల్లి08మే(జనంసాక్షి)**
మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల బడ్జెట్ గా తయారు చేసిందే బిఆర్ఎస్ పార్టీ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు.గురువారం రోజున మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుంకేట రవి, మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని ఆర్థిక విచ్ఛిన్నం చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు.మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గ్రామాల్లోకి వెళితే ప్రజలు ఆదరించకపోవడంతో రాజకీయ అజ్ఞానంతో అహంకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగుల సమస్యలు వినడానికి కూడా ఇష్టపడలేరని దొరల్లా వ్యవహరించారని గుర్తు చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉద్యోగుల సమస్యల పైన మూడు, నాలుగుసార్లు చర్చలు జరిపి న్యాయపరమైన వారి సమస్యలు పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఉన్నారని.గత ప్రభుత్వం పది సంవత్సరాలు రాష్ట్రాన్ని ఆర్థిక విచ్ఛిన్నం చేశారు.ఇప్పుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచే విధంగా ముఖ్యమంత్రి అహర్నిశలు పనిచేస్తుంటే చూసి ఓర్వలేకే ఈ విధమైనటువంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్రం ఆర్థికంగా విచ్చినమవుతున్న సందర్భంలో పాలకవర్గంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్,హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి ఎందుకు బాధ్యత వహించడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రేవంత్ రెడ్డి పై బురదజల్లే పని మాత్రమే చేస్తున్నారని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని లేకుంటే గ్రామాల్లో తిరగకుండా చేస్తామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి విచ్ఛిన్నం కావడానికి కారుకులు ఎవరు అనే చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు సమయము, స్థలము చెబితే అక్కడికి వచ్చి చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి,నాయకులు పడిగల ప్రవీణ్,నల్ల గణేష్ గుప్తా, వేములవాడ జగదీష్,శైలేందర్, శేఖర్,నరేందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్ ఆఫర్లో పన్నుల వసూళ్లలో..

**- మొదటి స్థానంలో రామగుండం కార్పొరేషన్..**



గోదావరిఖని, జనంసాక్షి:
ఎర్లీ బర్డ్ ఆఫర్ లో ఆస్తి పన్ను వసూలు చేయడంలో రామగుండం నగర పాలక సంస్థ ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లతో పోలిస్తే ప్రథమ స్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచింది . ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 ఆస్తిపన్ను చెల్లించిన వారికి పన్ను మొత్తంలో ఐదు శాతం రాయితీ ప్రకటిస్తూ ప్రభుత్వం ఏప్రిల్ మొదటి వారంలో ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించింది . ఎర్లీ బర్డ్ ఆఫర్ గడువు మొదట ఏప్రిల్ 30 తో ముగిసిపోయినప్పటికీ ప్రజల అభ్యర్థన మేరకు మే 7 వరకు ప్రభుత్వం పొడిగించింది. గడువు ముగిసిపోయే సమయానికి రామగుండం నగర పాలక సంస్థ 47.91 శాతం పన్ను వసూలు సాధించి ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే ప్రథమ స్థానంలో , రాష్ట్రంలోని 151 పట్టణ స్థానిక సంస్థలలో నాలుగవ స్థానంలో నిలిచింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 51,033 ఆస్తి పన్ను అస్సెస్మెంట్లు ఉండగా మొత్తం పన్ను డిమాండ్ రూ 19 . 14 కోట్లు ఉంది. ఇందులో 13, 915 పన్ను అస్సెస్మెంట్ల నుండి రూ 9.7 కోట్లు వసూలయింది. రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ ఎప్పటికప్పుడు పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తూ సిబ్బందికి మార్గ నిర్దేశం చేయడంతో స్వల్ప వ్యవధిలోనే రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించింది. పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి కృషి చేసిన డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఆర్ . ఓ . ఆంజనేయులు , ఆర్ఐలు శంకర్ రావు , ఖాజా , వార్డు అధికారులు , బిల్ కలెక్టర్లను రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి , కమిషనర్ అభినందించారు.

# ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం: మంత్రి శ్రీధర్ బాబు



జనంసాక్షి, (మంథని) : యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే మరో వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు 'ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం' కింద ఐదు నెలల శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సచివాలయంలో మంత్రి సమక్షంలో దీనికి సంబంధించి హైదరాబాద్ జెఎన్ టియు %-% టీసీఎస్ అయాన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీధర్ బాబు తెలిపారు. 'సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టం. దీనిని అర్థం చేసుకున్నందునే శిక్షణ పైన దృష్టి సారించాం. చదువు పూర్తి చేసే సమయానికి ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశంలో నైపుణ్యం పెంచగలిగితే ఉద్యోగాలు ఇవ్వడం కోసం కంపెనీలు వాటికవే పరుగెత్తుకుంటూ వస్తాయి. టీసీఎస్ అయాన్ సంస్థ మొదటి దశలో ప్రతి ఐదు నెలల(20 వారాల)కు వంద మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. ఆ సంస్థతో ఎంప్యానెల్ అయిన మూడు వేలకు పైగా కంపెనీలు వీరిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకుని ఉద్యోగాలు కల్పిస్తాయి. పైలట్ కార్యక్రమం కింద మొదట మంథనిలోని జెఎన్ టియూ కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద నైపుణ్య శిక్షణకు ఎంపిక చేస్తాం. గత ఏడాది దేశంలో యువత ఉపాధి కల్పన 44.3 నుండి 42.6% కు పడిపోయింది'. తెలంగాణాలో ఈ పరిస్థితి లేకుండా చూసేందుకే నైపుణ్య శిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అవగాహన ఒప్పంద కార్యక్రమంలో టీసీఎస్ అయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి, స్కిల్ ఎడ్యుకేషన్ బిజినెస్ హెడ్ స్మృతి ముల్యే, జెఎన్ టియు వైస్ ఛాన్సలర్ ప్రొ. టి కిషన్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియా రహిత తెలంగాణ గా మార్చుదాం

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 8 (జనంసాక్షి)**
ప్రపంచ తలసేమియా వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో తల సేమియా రహిత తెలంగాణ కరపత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కె రషీద్ గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 25 కోట్ల మంది తలసేమియా వ్యాధితో చిన్నారులు బాధపడుతున్నారని,దేశంలో ప్రతిరోజు తలసేమియా వ్యాధి చిన్నారులు జన్మిస్తున్నారని,శిశువు గర్భంలో ఉన్నప్పుడే హెబి ఎలక్ట్రోఫోరెసిస్ పరీక్ష,జన్యు పరీక్షలు,రక్త పరీక్ష లతో ముందుగానే గుర్తించవచ్చునని అలా గుర్తించడం వలన శిశువు జన్మించినప్పుడు ఈ వ్యాధి రాకుండా ప్రయత్నం చేయవచ్చునని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 250 మంది చిన్నారులు ప్రతి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఈ చిన్నారుల కోసం 2750 యూనిట్లకు పైగా రక్తాన్ని ఇప్పటివరకు అందజేయడం జరిగిందని,రానున్న రోజులలో చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం తలసేమియా చిన్నారులకు వైకల్యం కూడుకున్న సర్టిఫికెట్లను,వ్యాధులు రాకుండా ఉండడానికి కావలసిన పరీక్షలను ఉచితంగా అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు కిషన్,నర్సింలు,బాపురావు లు పాల్గొనడం జరిగింది.

# పాక్ ప్రభుత్వం ఉగ్రవాదులను ప్రోత్సహించడం సరికాదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిది మే 8 (జనంసాక్షి)**
జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు విలేకరుల సమావేశంలో జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా చైర్మన్ విజయ భాస్కరరావు. జిల్లా సహాయ కార్యదర్శి కటికం రాజిరెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం పహల్గామ్ లో భారతీయులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దేశంలో టూరిస్టులపై కాల్పులు జరిపి చంపడం మానవ హక్కులకు భంగం కల్పించడం అని ఇలాంటి ఉగ్రవాదులకు పాకిస్తాన్ లాంటి దేశం సపోర్ట్ చేయడం సరికాదని మానవత్వం లేకుండా మనుషులను చంపుతున్న ఉగ్రవాదులకు భారతదేశ ఆర్మీ పౌరులు తగిన బుద్ధి చెప్పడం ఇంతవరకు కేవలం అది ట్రయల్ గా మాత్రమే చేయడం జరిగిందని భారతదేశ ఆర్మీ పౌరులు కేవలము ఉగ్రవాదులపైనే దాడి చేసి తగిన గుణపాఠం చెప్పడం జరిగిందని ఇప్పటికైనా ఉగ్రవాదులు ఎక్కడున్నా తమ తీరును మార్చుకోకపోతే భారతదేశం ఆర్మీ పౌరులు వెతికి గుణపాఠం చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ విజయ భాస్కరరావు, జిల్లా కన్వీనర్ రవీందర్ రెడ్డి. జిల్లా సహాయ కార్యదర్శి కటికం రాజిరెడ్డి జిల్లా మీడియా ఇన్చార్జ్ సంకి నారాయణ రాజంపేట మండల చైర్మన్ గండెం నాగభూషణం. పాల్వంచ మండల చైర్మన్ అంబాల రవి. పాల్గొన్నారు.

# మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 8 (జనం సాక్షి)**
మహిళా శక్తి భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ వెనుక భాగంలో నిర్మిస్తున్న మహిళాశక్తి భవనం పనులను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళాశక్తి భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అన్నారు. నిర్మాణం పనులను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు 5 కోట్ల రూపాయలతో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణం పనులు నాణ్యతతో చేపట్టాలని, నిర్ణీత గడువులోగా నిర్మాణం పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఇతర ఇంజనీర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.





### త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా

# పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మే 08 (జనంసాక్షి) :**
జిల్లాలో ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మిషన్ భగీరథ సోర్స్ గా త్రాగు నీటి సరఫరా చేయాలని, అనవసరంగా బోర్లు వేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరుల పై ఆధారపడాలని అన్నారు. త్రాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలని అన్నారు.వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ త్రాగు నీటి ఇబ్బందులు వచ్చినా ఎంపీడీవోలు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అగ్రి రైస్ ఔట్రీచ్ అవగాహన సదస్సు

**సుల్తానాబాద్,మే 08(జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో గురువారం రోజున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ బ్యాంకు మేనేజర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రి రైస్ ఔట్రీచ్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఏజీఎం సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాల విధివిధానాల ప్రాముఖ్యత గురించి యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సుల్తానాబాద్ రైస్ మిల్ యజమాన్యంతో పాటు మహిళా సంఘం గ్రూప్ సభ్యులు అలాగే సుల్తానాబాద్ యూనియన్ బ్యాంక్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధి పనులు కట్టు దిట్టంగా చేపట్టాలి

### పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మే 08(జనంసాక్షి) :**
ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే పట్టణ అభివృద్ధి పనులను కట్టుదుట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజి లైన్ మొదలగు మౌలిక వసతుల పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందిగా ప్రతి ఇంటికి జరుగుతుందో లెదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి లబ్ధిదారుని పేరు పై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి 2 బీ.హెచ్.కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని , వీటిని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనుల పై నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి



పంపాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొవాలని కలెక్టర్ సూచించారు. మే చివరి నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి టౌన్ లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లెఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100% సేగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వెసి తడి చెత్త, పోడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలని అన్నారు.పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారులతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

నాగిరెడ్డిపేట్ మే 8 జనం సాక్షి...
మండలంలోని తాండూర్,ఆత్మకూర్ గ్రామాలలో లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైనటువంటి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పేదవారికి ఎంతో సహాయకరంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు నిలుస్తున్నన్నారు.ఇలాగే పేద ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం అండగా నిల్వాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింటూ నాయకులు మునిగేపల్లి సంగయ్య,హనుమంత్ రెడ్డి,మధు,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులను కాపాడుకునేందుకు 20న తలపెట్టే సమ్మెలో పాల్గొనాలి

### ఐక్య వేదిక నాయకుల పిలుపు

**యైటింక్లయిన్ కాలని మే 08 (జనంసాక్షి) :**
బొగ్గు పరిశ్రమ రక్షణ కోసం సింగరేణి బొగ్గు గనులను కాపాడుకునేందుకు మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి గని కార్మికులు పాల్గొనాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ, టిఎస్‌యుఎస్ రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి, ఏఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు జి రాములు, టిఎన్‌యుసి రాష్ట్ర నాయకులు ఏడుకొండలు పిలుపునిచ్చారు. గురువారం ఆర్జీ-2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో జరిగిన ద్వారా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను అమ్మకానికి పెట్టిందని బొగ్గు పరిశ్రమను సజీవంగా సమాధి చేస్తుందని సింగరేణిలో కొత్త బావులకు అనుమతించకుండా కట్టడి చేస్తున్నదని, బొగ్గుకు రేటును పెంచుకోకుండా అడ్డుపడుతుందని ప్రైవేటు ఆధానిల బొగ్గును.



అధిక ధరకు కొనుగోలు చేస్తున్నదన్నారు. అంబానీ, ఆదానిలాంటి మోడీ మిత్రులకు దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నదని, ఇందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకు వచ్చిందన్నారు. 10 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పరిశ్రమల రక్షణకోసం, ఉద్యోగ భద్రతకోసం, అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 26వేల రూపాయల వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పుప్రకారం సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20న జరుగు సార్వత్రిక సమ్మెకు సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఈ నరేష్, బి. అశోక్, దావు రమేష్, అస్వాక్, ఎం. రాయమల్లు, అజీమ్, ఎన్. రవీందర్, సుమంత్ రెడ్డి, సంతోష్, దుర్గం పోచయ్య, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## రైతుల పేరుతో రాజకీయాలు మానుకోవాలి : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ (జనంసాక్షి):**
ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 19 లక్షల 99 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా కేకే కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్య శ్రీ ని రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. గత ప్రభుత్వంలో అసలు గత ప్రభుత్వంలో ఎల్విసి అంటేనే తెలియదని ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఉపయోగపడేల అనేక మందికి ఎల్విసి లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరంగా పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నమని వేములవాడ నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందు తలెత్తకుండా నూతనంగా రుద్రంగి మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షలతో,



ఫాజుల్ నగర్ లో 1 కోటి 43 లక్షలతో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

**రైతులు ఎలాంటి అపోహలూ పెట్టుకోవద్దు**

వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నడుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వర్షం పడి తడిసిన ధాన్యాన్ని కూడా తప్పకుండా కొనుగోలు చేస్తన్నమన్నారు. కొందరు కావాలని రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తున్నారు.. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకుంటే ఇంటర్ మిడిట్ గోదాంలలో ధాన్యాన్ని నిలువ చేశామన్నారు. వారం పది రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తీ చేస్తామన్నారు. ప్రతి రోజూ అధికారులతో రైతులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తున్నాం, రైతులను అండం పెట్టుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. రైతులు తేడాను గమనించాలి రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దనీ,రేవంత్ రెడ్డి రైతును రాజుగా చేయాలనీ ముందుకు పోతున్నాం మన్నారు. కొన్ని విషయాల పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పద్ధతి ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. మీరూ అందించే సూచనల సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతున్నమన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.



## విద్యారంగ అభివృద్ధిలో మరోమెట్టు 'ఖని' పీజీ కళాశాల..

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని గోదావరిఖని పీజీ కళాశాల అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి ఏర్పడిందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పీజీ కళాశాలలో గురువారం అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. దాదాపు రూ. 9.97 కోట్లు విలువైన అకాడమిక్ నూతన భవన నిర్మాణానికి, రూ. 13.80లక్షల వ్యయంతో ఎంబీఏ భవనానికి, అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ హాజరై, భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, విద్యార్థులకు మంచి వసతులు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపుమాపునే మారుస్తూ 'మన ఊరు-మన బడి', 'ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు','గురుకులాల విస్తరణ', విశ్వవిద్యాలయాల మౌలిక వసతుల అభివృద్ధి వంటి పథకాలతో విద్యారంగాన్ని పటిష్టం చేస్తోందన్నారు. విద్యార్థులకు ఆధునిక తరహా తరగతి గదులు,సాంకేతిక శిక్షణకు అనుకూలమైన వసతులు, కాలేజీ ప్రాంగణ అభివృద్ధి వంటి కార్యక్రమాలు విద్యా ప్రమాణాల పెంపునకు తోడ్పడనున్నాయని ఎమ్మెల్యే మక్కాన్ సూచించారు. గోదావరిఖని ప్రాంత విద్యార్థులకు భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను కల్పించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, ప్రిన్సిపల్, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణకు సమ్మెను విజయవంతం చేయండి..

○ కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కొత్త గనులు కేటాయించాలి.. ○ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి..
○ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి.. ○ సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణిలో కొత్త గనుల కోసం, సంస్థ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సింగరేణిలో జరగబోయే ఒక రోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మికులకు సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఏఐటీయుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, టిబిజికెఎస్ సంఘాల నాయకులు కొరిమి రాజ్‌కుమార్, దేవులపల్లి రాజేందర్, తుమ్మల రాజిరెడ్డి, మాదాసు రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి పరిశ్రమ యాజమాన్యాలకు అనుకూలంగా ఉంటూ, ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమ లలో పని చేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధానాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన టోకెన్ సమ్మెకు పిలుపు నిచ్చాయని వారు పేర్కొన్నారు. అందులో భాగంగా సింగరేణిలో సైతం ఈ టోకెన్ సమ్మె ను నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు ప్రభుత్వ రంగ సంస్థల



ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల సాధన కొరకు సమ్మె చేస్తున్నామని అన్నారు. సింగరేణి మనుగడ సాధించాలంటే కొత్త గనులు రావాలని అందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. దేశవ్యాప్తంగా కోట్లదిమంది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని, ఈ సమ్మె విజయవంతం చేసి కేంద్రంలోని బిజేపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేద్దామని చూస్తుందని వారు ఆరోపించారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సింగరేణిలో ఒక రోజు టోకెన్ సమ్మె ను విజయవంతం చేయాలని వారు కార్మికుల కు పిలుపు నిచ్చారు. ముఖ్యంగా సమ్మె లో సింగరేణి కి చెందిన డిమాండ్‌లను పరిష్కరించాలని సి అండ్ ఎండికి సమ్మె నోటీసు ను అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సమ్మె నోటీసు లో నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కొత్త గనులు కేటాయించాలని, సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, అలవెన్సుల పై ఆదాయపు పన్ను ను యాజమాన్యమే చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలని, వారికి ఉద్యోగ భద్రత, కార్మిక ప్రమాద భీమా, సి.ఎం.పి.ఎఫ్ అమలు చేయాలని తదితర డిమాండ్ లను పెట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. మే 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో కార్మిక వర్గం పాల్గొని ఒక రోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్.ప్రకాష్, మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, జీగురు రవిందర్, ఎం.ఎ.గౌస్, బి.అన్నారావు, సయ్యద్ సోహేల్, సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్, నరహరి, సారయ్య, టిబిజికెఎస్ నాయకులు వడ్డెపెల్లి శంకర్, పి.శ్రీనివాస్ తో పాటు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి రోడ్లపై జులాయిగా తిరుగుతూ..

**- అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా..**

**- 'ఆపరేషన్ చబుత్రా' ..**

**- పోలీసులు అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా ఆధ్వర్యంలో 'ఆపరేషన్ చబుత్రా'ను నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ద్విచక్రవాహనాలపై పెట్రోలింగ్ చేశారు. రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లపై గుంపులుగా..జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ..మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని 60మంది యువకులను, 29 బైక్‌లు, 01 కారు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. పట్టుబడిన వారిపై ఇ-పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆపరేషన్ చబుత్రలో పట్టుబడిన వారి వెహికల్స్‌ను స్వాధీనం చేసుకొని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ చేపట్టారు. ఈ ఆపరేషన్ చబుత్రలో గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్, పోలీస్‌స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# క్రమశిక్షణతో లక్ష్యాలను అధిగమించండి

## గోదావరిఖని ఏసిపి మడత రమేష్



యైటింక్లయిన్ కాలని మే 08 (జనంసాక్షి) : విద్యార్థుల ఒక క్రమశిక్షణతో బాగా చదివి తమ తమ లక్ష్యాలను సాధించుకోవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో ఇటీవల పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులను సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రమశిక్షణతో చదువుపై పట్టు పెంచుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, తద్వారా మీరు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్ బాగుండాలంటే విద్యార్థులు మొబైల్‌కు దూరంగా ఉండాలని అప్పుడే చదువుపై శ్రద్ధ ఉంటుందన్నారు. యోగ, క్రీడల ద్వారా శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. పిల్లలు ఎంచుకున్న మార్గాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.తనయ 575, ఏ. భాను శ్రేయ 567, ఎం.అక్షర 562, కే.శ్రీజ 561, ఏ.ప్రభాస్ 559, ఈ. స్ఫూర్తి 554, ఏ.ప్రణవ్ 538, ఎన్. శ్రీహాసిని 536, సిహెచ్. హర్షిత 528, యు.అనన్య, పి.వినయ్ 524, వి.అశ్విత 511 శాలువాతో ఏసిపి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జక్కుల దామోదర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదేలు యాదవ్, హెచ్ఎం ఆర్.రవీందర్‌రావు, ఉపాధ్యాయులు సుహాసిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగులకు వేతనాల్లో

# తేడా లేకుండా చూడాలి

## -బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి

**యైటింక్లయిన్ కాలని మే 08 (జనంసాక్షి) :**
సింగరేణి సంస్థలో అండర్ గ్రౌండ్ పని చేస్తున్న ఉద్యోగుల వారి వారి డిజిగ్నేషన్లను కలిపిస్తూ, వారి జీత భత్యాలలో తేడా రాకుండా చూడాలని బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, సింగరేణిలో గల ఉద్యోగుల కొరకు నిరంతరముగా వారి స్థితిగతులను, జీవన ప్రమాణములను మేరుగుపరచే విధముగా, వారి హక్కుల కొరకు, వివిధ అధికారులతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరము చర్చలు జరుపుతునామన్నారు. సింగరేణిలో ఆక్యుపేషనల్ వ్యాధుల వలన, రోడ్ ఆక్సిడెంట్ గాయాల, మైన్ ఆక్సిడెంట్ గాయాల, వివిధ జబ్బుల వలన, కంపెనీ నిర్వహించుకునే కార్పొరేట్ మెడికల్ బోర్డ్ ద్వారా మెడికల్ అన్‌ఫిట్ అయ్యే అండర్‌గ్రౌండ్ డిజిగ్నేషన్ ఉద్యోగులకు సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఇవ్వడం వలన వారు న్యూనత భావానికి లోనై సంఘములో చాలా ఇబ్బందిపడుతూ జీవిస్తున్నారన్నారు. చాల మంది ఉద్యోగులు సమాజములో సరైన పాత్ర పోషించలేక, మధనపడుతూ ఉద్యోగమునకు గైరుహాజరు అవుచున్నారని తెలిపారు. కుటుంబంపై ఆర్థిక భారము పడి కుటుంబ పోషణ చాలా కష్టతరంగా మారిందన్నారు. వారి జీత భత్యాలలో తేడా రాకుండా చూడాలని యాజమాన్యాన్ని కోరారు.



## త్రిపుర గవర్నర్ ను కలిసిన ఎస్ కుమార్..

గోదావరిఖని, జనంసాక్షి
త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డిని గురువారం సాయంత్రం హైదరాబాద్ రాజ్ భవన్లో మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ జాతీయ ఎస్సి మోర్చా కార్యదర్శి ఎస్. కుమార్. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్త అన్నదాతల అవగాహన సదస్సు

ముస్తాబాద్ మే 8 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారీ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం ను బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల వారు ముస్తాబాద్ మండలం వ్యవసాయ అధికారి దుర్గం రాజు ఆధ్వర్యంలో . మద్దికుంట గ్రామంలో రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. రాజేందర్ మరియు డా. చిరంజీవి, ఏం సి చైర్మన్ తలారి రాణి , మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు , విస్తరణ అధికారి రేవతి పాల్గొని రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలు అనగా తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి -పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు తమ తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అనుష, సౌమ్య, నరేష్, అఖిల, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు..



**గంభీరావుపేట మే 8( జనంసాక్షి):**
గంబీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్, మరియు పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఆధ్వర్యంలో, రవాణా శాఖమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గంబీరావుపేట గాంధీ చౌక్ ఆవరణలో టపాసులు కాల్చి స్వీట్లు పంచుకుని కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం సొంత పార్టీ పైనే నిరసనలు ధర్నాలు నిర్వహించి రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని మెప్పించి ఒప్పించిన ఘనత పొన్నం కి దక్కుతుందని కొనియాడారు,మరియు ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఆపదలో ఉన్నవారికి అండదండగా నేనున్నా అంటూ వెనువెంటనే స్పందించే మంచి హృదయ స్వభావం గల మహానేత మన పొన్నం అని అన్నారు, ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా శంకర్, ఏ ఎం సి డైరెక్టర్ ఏ ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి, దేశెట్టి రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు కే లక్ష్మణ్, కె శ్రీనివాస్, యం భాస్కర్, మహేందర్, కె ప్రవీణ్, ఏ భాస్కర్, పి సురేష్, మాజీ సర్పంచ్, బాలయ్య, సీనియర్ నాయకులు నుశ్రాతుల్లా, యదుల్, జంగం రాజులు, ఆర్ లచ్చయ్య, బంగ్లా రాజు గౌడ్, బి ప్రసాద్, టి ప్రవీణ్, మల్లయ్య యాదవ్, ఎల్ నాంపల్లి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాలు మరియు మండల సమాఖ్య ఆడిట్

**నాగిరెడ్డిపేట్,మే 8 జనం సాక్షి**
2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాగిరెడ్డిపేట మండల సమాఖ్య మరియు 32 గ్రామ సంఘాల ఆడిట్ను పూర్తి చేసినట్లు ఏపిఎం జగదీష్ కుమార్ తెలిపారు.అశోక్ రెడ్డి అసోసియేట్ అండ్ టీమ్ సభ్యులు శివ మరియు రాజేష్ ఆడిట్ నిర్వహించారు.మండల సమైక్య కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరం సంబంధించి లెక్కల ఆడిట్ జరిగినట్లు,దీనిలో గ్రామ సమస్యలు మండల సమాఖ్య గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలు తదితర అంశాలను వారు క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.ఇట్టి ఆడిట్ నివేదికలను 10 రోజుల్లో జిల్లా కార్యాలయానికి పంపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు శాంత,వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు,సీసీలు,సిబ్బంది, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు



**చొప్పదండి, మే 8 (జనంసాక్షి ):**
తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వేడుకలో నాయకులు, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంట సంక్షేమ వెలుగులు నింపాలనే గొప్ప సంకల్పంతో ఎన్నో ఆటంకాలు ఎదురైనా తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మక కులగణన పూర్తి చేసి నేడు దేశానికే ఆదర్శంగా నిలిచేలా కృషి చేసిన బహుజన బిడ్డ జననేత తెలంగాణ రాష్ట్ర రవాణా%ë% బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,రామడుగు మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,మాజీ ఎంపీపీ ఒళ్ళల కృషహారి, ముద్దాసని రంగన్న,గుర్రం రమేష్ గౌడ్,కడారి శంకర్,మావూరపు రాములు, మునిగల చందు,నెరుమాట్ల మల్లేశం, గుంటీ స్వరూప,కొట్టే చంద్రయ్య,ఇర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, బాలకృష్ణ,సత్తు శ్రీనివాస్,ఆకుల సురేష్,పెద్ది రాజేందర్, కొలపురి శ్రీకాంత్,పలూరి ప్రసాద్, జహంగీర్,పిట్టల వెంకటేష్,నూనె చందు,నూనె శేఖర్, గడమళ్ళ గంగారం,సోమిడి శ్రీనివాస్, మేడి శంభయ్య,గంగరాజు ,చన్ పాషా,ఎలుగు రాజేందర్,రజాక్, మస్తాన్,రాజేందర్ రెడ్డి,రమేష్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.